@netifocusnews @focustv
http://epaper.netifocusnews.com
www.netifocusnews.com
TS-18-0006625

FOCUS TELUGU TV అనునిత్యం - ప్రజాపక్షం

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || హైదరాబాద్ || గురువారం 28, నవంబర్ 2024 || పేజీలు: 04

## 11నెలల్లో 48మంది

# విద్యార్థుల మృతి

### 30 నుంచి 7వరకు రాష్ట్రవ్యాప్తంగా గురుకుల బాట కార్యక్రమం

- గురుకుల, పాఠశాల విద్యను సంక్షోభంలోకి నెట్టిన రేవంత్ సర్కార్
- పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో విద్యార్థులను పొట్టన బెట్టుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- విద్యార్థులు చనిపోతున్న ఒక్క సమీక్ష కూడా నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదు
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్27: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో వరుసగా కొనసాగుతున్న మరణాలు విషాద సంఘటనల నేపథ్యంలో, ఆయా విద్యా సంస్థల్లో నెలకొన్న పరిస్థితులను తెలుసుకునేందుకు పార్టీ తరఫున గురుకుల బాట పేరుతో ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నట్లు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. ఈనెల 30 తేదీ నుంచి వచ్చే నెల 7వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని కేటీఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో ఉన్న గురుకుల విద్యాసంస్థలతో పాటు కేజీబీవీ, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలను కాలేజీలను పరిశీలిస్తారన్నారు. ఈ గురుకుల బాట కార్యక్రమానికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, విద్యార్థి విభాగం నాయకులకు సహకారం అందించాలని కేటీఆర్ సూచించారు. బాలికల విద్యాసంస్థల్లో పార్టీ మిగతా 2లో..

## పింఛన్ కోసం వృద్ధుల పడిగాపులు

- నాటి ప్రభుత్వంలో ఠంఛన్ వచ్చేది..
- కాంగ్రెస్ హయాంలో 20 దాటినా రాని పరిస్థితి
- ట్విటర్ వేదికగా విమర్శలు గుప్పించిన మాజీ మంత్రి కేటీఆర్

2

## కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి

# విభేదాల్లేవు..

### మంత్రివర్గ విస్తరణ విషయంపై పార్టీ అధిష్టానానిదే నిర్ణయం

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం..



హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 27: తెలంగాణలో కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాలు లేవని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. తమలో విభేదాలు అంటూ పసలేని విమర్శలు చేస్తే ప్రతిపక్షాలకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోన్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది కాకుల్లా అరుస్తున్నారని విమర్శించారు. మంత్రివర్గ విస్తరణ విషయమై పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. కాగా, మూసీ నిర్వాసితులు వ్యాపారాలు చేసుకోవడానికి రుణ సదుపాయం కల్పిస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు. హైడ్రా, మూసీ విషయంలో పూర్తిగా ఆలోచించాకే ముందుకు పోతున్నామన్నారు. మూసీ ప్రాజెక్టు విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును తాము స్వాగతిస్తున్నామన్నారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్ నేతలు వేలాది ఎకరాలు కాజేశారన్నారు. బీఆర్ఎస్ నేతలు కాజేసిన భూముల వివరాలను బయటకు తీస్తామన్నారు.



## ఇస్రో శుక్రయాన్‌కు కేంద్రం

# గ్రీన్ సిగ్నల్

న్యూఢిల్లీ, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 27: భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ కీలకమైన మిషన్లు చేపట్టబోతున్నది. వీనస్‌తో పాటు గగన్‌యాన్, చంద్రయాన్-3 ప్రాజెక్టులకు సిద్ధమవుతున్నది. 2028లో ఇస్రో శుక్రయాన్ మిషన్ ప్రయోగించనుండగా.. మిగతా 2లో..



## ధనిక రాష్ట్రాన్ని అప్పులపాల్జేశారు

- రూ.2 వేల కోట్లతో వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేయాలి
- రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశాం
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్) -నవంబర్ 27: ధనిక రాష్ట్రాన్ని కేసీఆర్ ప్రభుత్వం అప్పుల పాలు చేసిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. కొందుర్గ్ మండల కేంద్రానికి మరో మార్కెట్ కమిటీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గాంధీభవన్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... తెలంగాణ రైతుల తాము పండించిన పంటలు ఎగుమతి చేసుకోవడానికి ఔటర్ మిగతా 2లో..

## రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు

# మత మార్పిడి



- మత మార్పిడికి పాల్పడడం రాజ్యాంగాన్ని మోసం చేయడమే
- మతంపై విశ్వాసం లేకుండా మత మార్పిడి
- మత మార్పిళ్లకు కుల ధ్రువీకరణ పత్రాలు అనుమతించం
- మత మార్పిళ్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 27: మత మార్పిళ్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మతంపై విశ్వాసం లేకుండా కేవలం రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడికి పాల్పడడం రాజ్యాంగాన్ని మోసం చేయడమే అవుతుందని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. క్రైస్తవ మతానికి చెందిన ఓ మహిళకు షెడ్యూల్డ్ కుల ధ్రువీకరణ పత్రాన్ని నిరాకరిస్తూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. కేవలం రిజర్వేషన్ ప్రయోజనాల కోసం నమ్మకం లేకపోయినా మతం మార్చుకోవడాన్ని సుప్రీం కోర్టు అనుమతించదని జస్టిస్ పంకజ్ మిథాల్, జస్టిస్ ఆర్ మహదేవన్ బెంచ్? పేర్కొంది. ఇలా చేయడం కోటా విధానం ప్రాథమిక, సామాజిక లక్ష్యాలను బలహీనప రిచినట్లే అవుతుందని తెలిపింది. అలా చేయ డం బలహీన వర్గాల కోసం మిగతా 2లో..

# అదానీని అరెస్ట్ చేయాలి

- కేంద్రంలోని పెద్దలు అదానీని కాపాడుతున్నారు
- కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 27: సోలార్ విద్యుత్ కాంట్రాక్టుల కోసం దేశంలోని వివిధ రాజకీయ నాయకులు, అధికారులకు అదానీ గ్రూప్ రూ.2,200 కోట్ల లంచం ఇచ్చిందనే అభియోగాలు కలకలం రేపుతున్నాయి. పార్లమెంట్ ఉభయ సభలను కూడా అదానీ అంశం కుదిపేస్తోంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్ సభలో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం మిగతా 2లో..



## ప్రజాపాలన అంటే

# నిర్బంధాలా?

- నిర్బంధాలతో ఉద్యమాలు ఆగుతాయా?
- కాంగ్రెస్ పాలనను ప్రశ్నించిన ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 27: ప్రజాపాలన అంటూ చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాలతో పాలన సాగిస్తుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మాగునూరు జెడ్పీ హైస్కూల్‌లో వరుస ఫుడ్ మిగతా 2లో..



# 11నెలల్లో 48మంది విద్యార్థుల మృతి

(మొదటి పేజీ తరువాయి..)

తరపున విద్యార్థి విభాగం మహిళా నాయకులు, పార్టీ మహిళా నాయకులు సందర్శిస్తారని కేటీఆర్ తెలిపారు. జడ్పీ చైర్మన్లు ఎంపీపీలు, ఎంపీటీసీలు కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మహిళా సీనియర్ నాయకులు గురుకుల విద్యాసంస్థలను సందర్శించి బాలిక సమస్యలను అధ్యయనం చేసి నివేదిక ఇస్తారని చెప్పారు. గురుకులాల్లో విద్యార్థులు మరణించడం, విషాహారం కారణంగా విద్యార్థులు హాస్పిటల్ పాలవుతున్న ఘటనలపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పాలనను గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యం వహిస్తూ విద్యార్థులకు చావులకు ఈ ముఖ్యమంత్రే కారణమవుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రాష్ట్ర వ్యాప్తంగా 48 విద్యార్థులు మరణించడం బాధాకరమన్నారు. విద్యాసంస్థల్లో ఉన్న దుర్భరమైన పరిస్థితులను తట్టుకోలేక 23 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని.. 8 మంది అనుమానాస్పదంగా మృతి చెందారన్నారు. నలుగురు విషాహారం తిని.. మరో 13 మంది ఆనారోగ్యంతో చనిపోయారన్నారు. అంతేకాకుండా గత ఏడాది కాలంలో 38 ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరిగాయని చెప్పారు. 886 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన హాస్పిటల్ పాలు కాగా.. నలుగురు విద్యార్థులు మరణించారన్నారు. వాంకిడిలో విషాహారం తిని శైలజ అనే విద్యార్థిని చనిపోయిన ఘటన మరవకముందే మహబూబ్‌నగర్ జిల్లాలో వరుసగా ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరగటం చూస్తుంటే ఈ ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందో అర్థం చేసుకోవచ్చన్నారు. ముఖ్యమంత్రికి పరిపాలన అనుభవం లేకపోవటం, కీలకమైన విద్యాశాఖను ఆయన తన దగ్గరే పెట్టుకొని నిర్లక్ష్యం చేస్తుండటం విద్యార్థుల పాలిట శాపంగా మారిందన్నారు. మొదటి సంఘటన జరిగినప్పుడే ఈ ముఖ్యమంత్రి స్పందించి ఉంటే ఇంత మంది విద్యార్థుల ప్రాణాలు పోయి ఉండేవి కాదన్నారు. ఇంత జరుగుతున్న కూడా ఈ ముఖ్యమంత్రికి ఆ పిల్లల తల్లితండ్రులు కడుపుకోత కనిపించటం లేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఢిల్లీకి 28 సార్లు వెళ్లటానికి ముఖ్యమంత్రికి సమయం ఉంది కానీ బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు చనిపోతుంటే కనీసం ఒక్కసారి కూడా సమీక్ష నిర్వహించాలన్న సోయి లేదా అని ఆయన ప్రశ్నించారు. పిల్లలకు సరైన అన్నం పెట్టటం, వారి బాగోగులు చూసుకోవటం కూడా చేతకాని దద్దమ్మ ప్రభుత్వమిదంటూ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరితే బీఆర్ఎస్వీ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని చెప్పారు. ఇది ప్రజాపాలన కాదు.. విద్యార్థులను పొట్ట పెట్టుకుంటున్న పాపపు పాలన అని మండిపడ్డారు. విద్యార్థుల చావులను పట్టించుకోని ఈ ప్రభుత్వానికి తప్పకుండా వారి ఉసురు తగులుతుందని అన్నారు. నిర్వహణ చేతకాక ఈ ప్రభుత్వం గురుకుల, పాఠశాల విద్యను పూర్తిగా సంక్షోభంలోకి నెట్టిందని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులను చదువుకు దూరం చేసే కుట్రలో భాగంగా రేవంత్ రెడ్డి ఇంత నిర్దయగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇన్ని వరుస సంఘటనలు జరుగుతున్నప్పటికీ ముఖ్యమంత్రికి చీమ కుట్టినట్లైనా లేదా అని ప్రశ్నించారు. మొదటి సంఘటన జరిగినప్పుడే ఈ ముఖ్యమంత్రి స్పందించి ఉంటే విద్యార్థుల మరణాలు జరిగి ఉండేవి కాదన్నారు. గురుకుల విద్యాసంస్థల నిర్వహణలో అపారమైన అనుభవమున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో కమిటీని వేస్తున్నట్లు కేటీఆర్ చెప్పారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సహా సభ్యులుగా డాక్టర్ ఆంజనేయులు గౌడ్, ఎర్రోళ్ల శ్రీనివాస్, రాజారామ్ యాదవ్, వాసుదేవ రెడ్డి ఉంటారన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కి విద్యా సంస్థల నిర్వహణ, అక్కడి సమస్యలపై సమగ్ర అవగాహన ఉందని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగే గురుకుల బాటలో భాగంగా రాష్ట్రంలోని అన్ని గురుకుల విద్యాసంస్థలతో పాటు కస్తూర్బా కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్స్, రెసిడెన్షియల్ కాలేజీలను సందర్శించనున్నారు. అక్కడ నెలకొన్న పరిస్థితులను అధ్యయనం చేయనున్నారు. కమిటీ ఈ నెల 30 నుంచి వచ్చే నెల 7 వ తారీఖు వరకు రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలను సందర్శించి అక్కడి స్థితిగతులు, సౌకర్యాలను, పరిస్థితులను తెలుసుకోనుంది. విద్యార్థులు, వారి తల్లితండ్రులు ఎదుర్కొంటోన్న సమస్యలు, తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేయనుంది. కమిటీ అందించే నివేదిక ఆధారంగా గురుకుల విద్యాసంస్థల సమస్యలను గుర్తించి వాటి పరిష్కార మార్గాలను ప్రభుత్వానికి సూచిస్తామని కేటీఆర్ చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించకుంటే వివిధ రూపాల్లో ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకువచ్చేలా కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ అంశాన్ని తాము రాజకీయం చేయాలని ప్రయత్నించటం లేదని చెప్పారు. విద్యార్థుల మరణాలను నివారించటం విఫలమవటం, వారికి నాణ్యమైన ఆహారాన్ని అందించలేకపోతున్న దానిపై ప్రభుత్వమే ఆత్మవిమర్శ చేసుకోవాలని కేటీఆర్ సూచించారు. అదే విధంగా కమిటీ నివేదికలో ప్రస్తావించే అంశాలను తాము శాసన సభలో లేవనెత్తుతామని ఈ సందర్భంగా కేటీఆర్ తెలిపారు.

## పింఛన్ కోసం వృద్ధులు పడిగాపులు

మాజీ సీఎం కేసీఆర్ పాలనలో వృద్ధులు ఎవరి మీద ఆధారపడకుండా మందు బిళ్లలు, ఇంటి నిత్యావసరాలు పింఛన్ డబ్బులతో తెచ్చుకునేవారని, కానీ కాంగ్రెస్ పాలనలో అది సాధ్యం కావడం లేదని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ఏలుబడిలో వృద్ధులు పింఛన్ల కోసం పడిగాపులు పడుతున్నారన్నారు. నెలానెలా సరైన సమయంలో పింఛన్లు ఇవ్వకపోవడంతో వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలో నిత్యం ఎక్కడో చోట పింఛన్ల కోసం రోడ్డెక్కుతున్న ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో పింఛన్ వృద్ధులు రోడ్డెక్కి వెంటనే పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో నెలనెలా సక్రమంగా పింఛన్ వచ్చేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చినంక పింఛన్ డబ్బుల కోసం ఎదురుచూడాల్సి వస్తుందని వాపోయారు. 18 నుంచి 20వ తేదీలోగా పోస్టాఫీసుల్లో ఇచ్చేవారని.. నవంబర్ 25వ తేదీ వచ్చినా ఇంకా డబ్బులు ఇవ్వలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండురోజుల్లోనే వచ్చేలా చూస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో వృద్ధులు శాంతించారు. తెలంగాణాలో పింఛన్ల కోసం కోసం వృద్ధులు రోడ్డెక్కుతారని ఎవరు అనుకున్నారు.. టంచన్‌గా అకౌంట్లో పడే పడే పైసలు ఆగిపోతాయని ఎవరునుకున్నారు? అన్నారు. మూసీ బ్యూటిఫికేషన్ కోసం లక్షా యాభై వేల కోట్లు వెదజల్లి.. కనికరం లేకుండా వృద్ధుల పెన్షన్ డబ్బులను ఆపుతారని అనుకున్నారన్నారు. మందుబిల్లల కోసం కొడుకులు, కోడళ్ల దగ్గర చేయిచాచే అవసరమే లేని రోజుల నుంచి మళ్లీ వేడుకునే 'మార్పు' వస్తుందని ఎవరు ఊహించారని.. అణువణువునా కర్కశత్వాన్ని నింపుకున్న ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా ఇక్కట్లే ఉంటాయని ఎవరనుకున్నారు..? మార్పు ఇంత మోసగిస్తుందని ఎవరనుకున్నారు? అంటూ 'ఎక్స్' (ట్విట్టర్)లో పోస్ట్ పెట్టారు.

# ధనిక రాష్ట్రాన్ని అప్పులపాల్జేశారు

(మొదటి పేజీ తరువాయి..)

రింగ్ రోడ్డుకు దగ్గరలో రూ.2 వేల కోట్లతో వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారని చెప్పారుఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశామని గుర్తుచేశారు. 30వ తేదీన మహబూబ్ నగర్‌లో జరిగే రైతు పండుగలో పెండింగ్ ఉన్న వారికి రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. దేశ విదేశాల్లో తెలంగాణ బియ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లలో కూడా దోచుకుందని విమర్శించారు. మహబూబ్ నగర్ బిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నారని.. తప్పకుండా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్‌కి కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేస్తామని మాటిచ్చారు. కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినా రైతుల సమస్యలను రేవంత్ ప్రభుత్వం త్వరగా పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. మహబూబ్ నగర్‌లో జరిగే రైతుల సదస్సుకు రైతులు భారీగా హాజరు కావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.రాష్ట్రంలో ఈ ఏడాది పాటు చాలా వ్యవసాయ సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. రైతు సంక్షేమానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు 30వ తేదీన మహబూబ్‌గర్‌లో జరిగే రైతు సదస్సులో వివరిస్తాం. రేపు మహబూబ్‌నగర్‌లో భారీ ఎత్తున వ్యవసాయ ప్రదర్శన ఉంది. అలాగే మూడు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నాను. జిల్లాల వారీగా ఆయా ఇన్‌చార్జ్ మంత్రులు ఈ కార్యక్రమాలను తీసుకోవాల్సి ఉంది. ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మహబూబ్‌గర్ రైతు సదస్సు పెద్ద ఎత్తున విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు.

# రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడి

(మొదటి పేజీ తరువాయి..)

ఉద్దేశించిన రిజర్వేషన్ల విధానాల స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని, అది రాజ్యాంగాన్ని మోసం చేయడమే అవుతుందని అభిప్రాయపడింది. హిందూ తండ్రికి, క్రైస్తవ తల్లికి పుట్టిన సెల్వరాణి అనే ఓ మహిళ క్రైస్తవురాలిగా బాప్టిజం తీసుకుంది. ఆ తర్వాత తాను హిందువుగా ప్రకటించుకుంది. 2015లో పుదుచ్చేరిలోని అప్పర్? డివిజన్ కర్క్ పోస్ట్?కు దరఖాస్తు చేసుకునేందుకు ఎస్?సీ సర్టిఫికెట్? ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించింది. తాను హిందూ మతాన్ని ఆచరిస్తున్నానని, అందుకే ఎస్?సీ సర్టిఫికెట్ కావాలని కోరింది. విచారణ చేపట్టిన హైకోర్టు కుల ధ్రువీకరణ పత్రం ఇచ్చేందుకు నిరాకరించి. దీనిపై సుప్రీం కోర్టులో సవాల్ చేయగా హైకోర్టును తీర్పును సమర్థించింది. పిటిషనర్? క్రైస్తవ మతాన్ని ఆచరిస్తూనే ఉన్నారని, ఆమె తిరిగి హిందూ మతంలోకి మారినట్లు ఎటువంటి ఆధారాలు లేవని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పిటిషనర్ తండ్రి షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తి అయిన తర్వాత క్రిస్టియన్?గా మతం మార్పినట్లు డాక్యుమెంటరీ ఆధారాల ద్వారా స్పష్టమైనట్లు న్యాయస్థానం తెలిపింది. పిటిషన్?రకు వ్యతిరేకంగానే సాక్ష్యాలు ఉన్నాయని, కేవలం రిజర్వేషన్? ప్రయోజనాల కోసమే మత మార్పిడి చేసుకున్నట్లుగా అర్థమవుతుందని పేర్కొంది. అందుకే కుల ధ్రువీకరణ పత్రాన్ని ఇచ్చేందుకు అనుమతించమని సుప్రీం కోర్టు తీర్పులో పేర్కొంది.

# దిలావర్‌పూర్‌లో రైతుల దెబ్బకు దిగొచ్చిన రేవంత్ రెడ్డి

- లగచర్లలోనూ తప్పు ఒప్పుకొని వెనక్కి తగ్గిపో
- వెనక్కి తగ్గినంత మాత్రాన రేవంత్ రెడ్డి కిరీటం పడిపోదు
- సీఎం ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోవడం లేదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 27:

తప్పు ఒప్పుకొని వెనక్కి తగ్గినంత మాత్రాన రేవంత్ రెడ్డి కిరీటం ఏమీ పడిపోదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దిలావర్‌పూర్‌లో రైతుల దెబ్బకు దిగొచ్చిన రేవంత్ రెడ్డి లగచర్లలోనూ లెంపలేసుకోవాలని సూచించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.వెంటనే లగచర్లలో... అల్లుడి కోసం... అదానీ కోసం... ఇండస్ట్రియల్ కారిడార్ ముసుగులో పెడుతున్న ఫార్మా, సిమెంట్ ఫ్యాక్టరీల ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమాయకులైన గిరిజనుల భూములను దొంగచాటుగా బలవంతంగా లాక్కునే కుట్రలకు ఇప్పటికైనా తెరదించాలని పేర్కొన్నారు. అక్కడ శాంతిని నెలకొల్పాల్సి ఉందన్నారు.ఢిల్లీలో రైతుల సంఘటన శక్తిలో ఉన్న బలం ముందు దేశ ప్రధాని కూడా చివరికి వెనక్కి తగ్గిన చరిత్ర మన కళ్ళ ముందు ఉందని కేటీఆర్ రాసుకొచ్చారు. అనాలోచిత నిర్ణయాలతో మొన్న లగచర్లలో లడాయికి కారణమైన రేవంత్ రెడ్డి.. తన మొండి వైఖరి వల్లే నిన్న నిర్మల్‌లో ఇథనాల్ మంటలను రాజేశారని ఆరోపించారు.తలకు మాసిన ఆలోచనలతో రేపు రేవంత్ ఏ జిల్లాలోని... ఏ పచ్చని పంట పొలాల్లో ఎలాంటి బాంబు పేలుస్తారోననే భయం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులందరిలో వ్యక్తమవుతోందన్నారు. ప్రజల అభీష్టం మేరకు నడుచుకోవడం... వారి మనోభావాలను గౌరవించడమనేది పాలకుడి ప్రాథమిక విధి అని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని గుర్తెరిగి వెంటనే నిర్మల్ తరహాలోనే... సొంత నియోజకవర్గంలో లగచర్ల సమరానికి ఫుల్ స్టాప్ పెట్టాలని హితవు పలికారు. లేదంటే జరిగే పరిణామాలకు సీఎం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు పరిశీలిస్తారు. గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టిందని కేటీఆర్ ఆరోపించారు. 11 నెలల్లో 52 మంది విద్యార్థుల మృతి చెందారని, ఇందులో 38 ఫుడ్ పాయిజన్ సంఘటనలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో ఈ ముఖ్యమంత్రి విద్యార్థులను పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి కనీసం విద్యాశాఖ మంత్రి లేడన్నారు. అయినా సీఎం ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోవడం లేదని ఎద్దేవా చేశారు. విద్యార్థులు చనిపోతున్నప్పటికీ ఒక్క సమీక్ష నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదని హెచ్చరించారు. గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరపున అధ్యయన కమిటీ వేస్తున్నామన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీ వేస్తున్నట్లు తెలిపారు. గురుకులాలను పరిశీలించి ఈ కమిటీ నివేదిక ఇస్తుందన్నారు. ఈ అంశాలను తాము అసెంబ్లీలో లేవనెత్తుతామన్నారు.

# గౌతమ్ అదానీపై గందరగోళం..

- లోక్‌సభలో విపక్షాల గందరగోళం - అదానీ విషయంలో కేంద్ర సర్కార్ వైఖరి ఏమిటో చెప్పాలి
- సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపైనా చర్చ - అసభ్యకర పోస్టుల వ్యవహారంపై కేంద్రం సీరియస్ - కఠినమైన చట్టాలను రూపొందించాన్న మంత్రి అశ్విని వైష్ణవ్

న్యూఢిల్లీ, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 27:

అదానీని వెంటనే అరెస్ట్ చేయాలని రాహుల్ డిమాండ్అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీపై అమెరికాలో లంచం ఆరోపణలు, ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో జరిగిన హింసాకాండపై బుధవారం లోక్‌సభలో విపక్షాలు గందరగోళం సృష్టించాయి. ఈ సందర్భంగా విపక్ష ఎంపీలు కూడా నినాదాలు చేశారు. దీంతో తొలుత లోక్‌సభ 12 గంటల వరకు వాయిదా పడినప్పటికీ, ఆ తర్వాత గందరగోళం కొనసాగడంతో రోజంతా వాయిదా పడింది. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ అదానీని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. "చిన్నారోపణలతో ప్రజలను అరెస్టు చేసే కేంద్రం, ఇంత పెద్ద ఆరోపణల విషయంలో ఎందుకు నిశ్శబ్దంగా ఉంది?" అని ప్రశ్నించారు.అదానీ ఈ ఆరోపణలను అంగీకరిస్తాడని ప్రభుత్వం నమ్ముతుందా అని ఆయన సూటిగా ప్రశ్నించారు.లంచాల ఆరోపణలపై ప్రభుత్వం ఎలా స్పదిస్తుందో అని ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు.ఇక బీజేపీ ఎంపీ మహేష్ జెఠ్మలానీ మాత్రం ఈ వ్యవహారంపై కాంగ్రెస్‌ను విమర్శించారు.రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ ఈ అంశాన్ని పెద్దది చేస్తోందని పేర్కొన్నారు. "భారత గ్రోత్ స్టోరీని అడ్డుకోవడమే యూఎస్ ఆరోపణల ఉద్దేశం," అని ఆయన అన్నారు. అదానీ గ్రూప్ కాంట్రాక్టులు పొందడంలో భారత శత్రు దేశాలను కూడా దాటగలిగిందని అభిప్రాయపడ్డారు. మరోవైపు ఏపీలో సోషల్ మీడియా పోస్టులపై ప్రకంపనలు కొనసాగుతున్నాయి. సోషల్ మీడియాలో కించపర్చేలా పోస్టులు పెట్టారంటూ ఇప్పటికే అనేక మందిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సోషల్ మీడియాలో విపరీత ధోరణులు కనిపిస్తున్నాయని.. నాయకులను, మహిళలను కించపరుస్తూ పోస్టులు పెడుతున్నారని సీఎం చంద్రబాబు నాయుడు సైతం పలుమార్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టే వాళ్లను వదిలిపెట్టబోమని హెచ్చరించారు. సోషల్ మీడియాలో మహిళలను వేధిస్తున్న వారిని ఎలా నియంత్రించాలనే అంశంపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇలా సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. దేశవ్యాప్తంగా ఇదేరకమైన వ్యతిరేకత, ఆగ్రహం వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలో.. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టుల వ్యవహారంపై కేంద్రం ప్రభుత్వం లోక్‌సభ వేదికగా కీలక ప్రకటన చేసింది.. అలాంటి వాళ్ల సంగతి చూస్తామంటూ పేర్కొంది. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై సీరియస్ అయిన కేంద్రం.. అసభ్య కంటెంట్ నియంత్రించడానికి కఠిన చట్టం తెస్తామని కేంద్రం తెలిపింది. సోషల్ మీడియాలో అసభ్యకరమైన కంటెంట్‌ను తనిఖీ చేసేలా చట్టాలను రూపొందించాల్సిన అవసరం ఉందని కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ అంశంపై స్టాండింగ్ కమిటీ దృష్టిపెడుతుందని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. మనకు, విదేశాలకు సంస్కృతుల్లో చాలా తేడా ఉందని చెప్పారు.. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై.. ప్రశ్నోత్తరాల్లో ఎంపీ అరుణ్ గోవిల్ ప్రశ్నకు అశ్వినీ వైష్ణవ్ ఈ విధంగా జవాబు చెప్పారు. దినపత్రికలు, మీడియా సంస్థల్లో ఎడిటోరియల్ కంటెంట్‌ను తనిఖీ చేయడానికి ప్రత్యేకంగా ఎడిటోరియల్ వ్యవస్థ ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏవైనా తప్పులు దొర్లితే దాన్ని సరి చేస్తారని.. సోషల్ మీడియాలో మాత్రం అలాంటి వ్యవస్థ ఏదీ లేదంటూ తెలిపారు. యూజర్లు మీడియాకు మించి స్వేచ్ఛగా వ్యవహరిస్తోన్నారని, ఫలితంగా అనేక రకాల అసభ్యకరమైన కంటెంట్ పోస్ట్ అవుతోందని తెలిపారు. ఈ సమస్యను పార్లమెంటు స్టాండింగ్ కమిటీ టేకప్ చేస్తుందని.. కఠినమైన చట్టాలను రూపొందించాలని తాను కోరుకుంటున్నానని అశ్విని వైష్ణవ్ తెలిపారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో అసభ్యకరమైన కంటెంట్‌ను అరికట్టడానికి ప్రస్తుత చట్టాలను మరింత కఠినతరం చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ నొక్కిచెప్పారు.

# ప్రజాపాలన అంటే నిర్బంధాలా?

(మొదటి పేజీ తరువాయి..)

పాయిజన్ ఘటనలపై బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తారని, ప్రజలతో కలిసి ఉద్యమిస్తారనే భయంతో తెల్లవారుజామునే అక్రమ అరెస్టులకు తెరలేపింది కాంగ్రెస్ సర్కార్ అంటూ ధ్వజమెత్తారు. ప్రజా పాలను అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పెద్దలు, ప్రజలు నిలదీస్తారనే భయంతో బీఆర్ఎస్ నేతలు, ప్రజలను నిర్బందిస్తూ, తెలంగాణ ఉద్యమం నాటి సమైక్య రాష్ట్ర ప్రభుత్వ అణిచివేతలను తలపిస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాం మోహన్ రెడ్డి, కార్యకర్తల ముందస్తు అరెస్టును తీవ్రంగా ఖండించారు. తెలంగాణ గడ్డ పోరాటాల పురిటిగడ్డ.. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ప్రజా తిరుగుబాటులను అణిచివేయాలనుకోవడం మూర్ఖత్వమన్నారు. మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. దీంతో పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ క్రమంలో మక్తల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు మద్దతుగా బీఆర్ఎస్ నేతలు ఆందోళన నిర్వహించే అవకాశం ఉందనే అనుమానంతో బుధవారం తెల్లవారు నుంచే పోలీసులు అరెస్టులకు దిగారు. అరెస్టు చేసిన నాయకులను జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. మాగనూరులో నిరసనలు, ఆందోళనలు జరుగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా డీఎస్పీ లింగయ్య నేతృత్వంలో భారీగా పోలీసులను మోహరించారు. చిట్టెం రామ్మోహన్ రెడ్డి అక్రమ అరెస్టు నిరసిస్తూ బీఆర్ఎస్ నేతలు మక్తల్ జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టగా.. వారిని పోలీసులు అరెస్టు చేశారు.

# అదానీని అరెస్ట్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

లోని కొందరు పెద్దలు అదానీని కాపాడుతున్నారని... అదానీని వెంటనే అరెస్ట్ చేయాలని రాహుల్ డిమాండ్ చేశారు. చిన్న విషయాలకే వందలాది మందిని అరెస్ట్ చేస్తున్నారని... అదానీని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. అదానీ జైల్లో ఉండాలని అన్నారు. తనపై వచ్చిన లంచాల ఆరోపణలను అదానీ ముమ్మాటికీ ఒప్పుకోరని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా బీజేపీ ఎంపీ మహేశ్ జెఠ్మలానీ మాట్లాడుతూ.. రాజకీయ లబ్ధి కోసం అదానీ వ్యవహారాన్ని కాంగ్రెస్ రాద్ధాంతం చేస్తోందని విమర్శించారు. అమెరికా న్యాయస్థానంలో వచ్చిన ఆరోపణలను గుడ్డిగా అనుసరించడం సరికాదన్నారు.

# అది కేటీఆర్ ప్రాజెక్టు.. తలసాని కొడుకు పరిశ్రమే

- ఇథనాల్ పరిశ్రమకు పర్మిషన్ ఇచ్చిందే బీఆర్ఎస్ పార్టీ
- ఇప్పుడేమీ తెలియనట్లు రైతులను రెచ్చగొడుతున్నారు
- నిర్మల్ ప్రజలు నిజాలు తెలుసుకోవాలి
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 27:

నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లోని ఇథనాల్ పరిశ్రమ కేటీఆర్ ప్రాజెక్టు అని, ఆయనతో ఉన్న సంబంధాలతోనే తలసాని శ్రీనివాస్ యాదవ్ తనయుడు సాయికిరణ్ డైరెక్టర్‌గా ఉన్న కంపెనీకి అనుమతులు ఇచ్చారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఇథనాల్ పరిశ్రమకు పర్మిషన్ ఇచ్చింది బీఆర్ఎస్ పార్టీయేనని.. ఇప్పుడు ఏమీ తెలియనట్లుగా నటిస్తూ ఆ పార్టీయే రైతులు రెచ్చగొడుతోందని విమర్శించారు. బుధవారం నాడు గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఇథనాల్ పరిశ్రమ విషయంలో మాట్లాడటానికి కేటీఆర్‌కు సిగ్గుండాలని విమర్శించారు. వారి హయాంలోనే ఈ పరిశ్రమకు అనుమతులు ఇచ్చింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ఈ విషయాన్ని రైతుల మధ్యనే తేల్చుకునేందుకు సిద్ధమా? అని సవాల్ చేశారు. తమ ప్రభుత్వం గురించి మాట్లాడే నైతిక హక్కు వారికి లేదన్నారు. నిర్మల్ ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలని.. బీఆర్ఎస్ నేతల మాటలు నమ్మవద్దని కోరారు. దిలావర్‌పూర్‌లో పరిస్థితులను పరిశీలించాకే ఇథనాల్ పరిశ్రమ విషయంలో ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం మూడు రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువస్తే వాటిని భుజాన మోసింది బీఆర్ఎస్ కాదా? అని నిలదీశారు. వెనుకబడిన లగచర్లలో ఇండస్ట్రియల్ పార్క్ తెస్తుంటే బీఆర్ఎస్ ఇష్టారీతిన ఆరోపణలు చేస్తోందన్నారు. ఇలాంటి విమర్శలతో బీఆర్ఎస్‌కు తాత్కాలిక ఆనందం ఉన్నప్పటికీ, భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవన్నారు.

# రామంతాపూర్‌లో పేలిన ఎలక్ట్రిక్ బైక్

- పక్కన ఉన్న మరో 8 బైక్ లు దగ్ధం..!

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 27:

హైదరాబాద్ రామంతాపూర్‌లో ఓ ఇంట్లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఎలక్ట్రిక్ బైక్ బ్యాటరీ ఒక్కసారిగా పేలి మంటలు చెలరేగాయి. దీంతో ఆ పక్కనే పార్కింగ్ లో ఉన్న మరో 8 బైక్ లకు మంటలు వ్యాపించాయి. బుధవారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో వివేక్ నగర్ లో ఈ ఘటన చోటు చేసుకుంది. మంటలను అదుపు చేసేందుకు స్థానికులు ప్రయత్నించారు. అప్పటికే పూర్తిగా బైకులు దగ్ధమయ్యాయి. కేసు నమోదు చేసుకున్న ఉప్పల్ పోలీసులు%౩ా% అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.ఇటీవలే జగిత్యాల జిల్లాలో కూడా ఎలక్ట్రిక్ బైక్ పేలింది. జగిత్యాల రూరల్ మండలం బాలపెల్లి గ్రామంలో బైక్‌కు ఛార్జింగ్ పెడుతుండగా.. ఈ ఘటన జరిగింది. ఛార్జింగ్ పెట్టిన కేవలం ఐదు నిమిషాలలోనే బైక్ పేలిపోయింది. కొనుగోలు చేసి 40 రోజులు కాకముందే బైక్ పేలడంపై బాధితుడు బెతి తిరుపతి రెడ్డి, కుటుంబ సభ్యుల ఆందోళన వ్యక్తం చేశారు. బైక్ డిక్కీలోనే వరి ధాన్యం డబ్బులు సుమారు రూ.1.90 లక్షలు ఉన్నట్టు బాధితుడు తిరుపతి రెడ్డి వాపోయారు.చాలా చోట్ల ఎలక్ట్రిక్ బైకులు పేలుతున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. అయితే వీటికి షార్ట్ సర్క్యూట్ కారణమా లేక ఇతర కారణాలా అనే విషయంలో స్పష్టత రావటం లేదు. మరోవైపు ఎలక్ట్రిక్ బైకుల కొనుగోళ్లు కూడా పెరుగుతున్నాయి. మార్కెట్ లోకి కొత్త కొత్త రకాల బైకులు వస్తున్నాయి.

# 29న దీక్ష దివాస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## -బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజ్ పిలుపు...!



**నేటి ఫోకస్ న్యూస్,బోనకల్లు మాగి ముఖేష్:**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ పిలుపుమేరకు ఈనెల 29వ తారీఖున జరిగే దీక్షా దివాస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బోనకల్ మండల కమిటీ సమవేశంలో బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమల్ రాజు బోనకల్ మండల కార్యాలయంలో ముఖ్య నాయకుల సన్నాహ సమావేశం జరిగింది. మధిర నియోజకవర్గం మాజీ లింగాల కమల్ రాజ్ మాట్లాడుతూ ఈనెల 29న జరిగే దీక్ష దివాస్ కు నలుమూలల నుండి భారీగా తరలి రావాలని కోరారు. ఒక చుక్క రక్తం కారకుండా తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన మన అధినాయకులు కేసిఆర్ పాదయాత్రలు,రహదారుల, దిర్బంధం, రాస్తారోకోలు, ఎన్నో నిరసనలతో ఉద్యమం జరిగిందని గుర్తు చేశారు. కేసిఆర్ దీక్ష చేసి ప్రాణాలకు తెగించి "తెలంగాణ వచ్చుడో.. కెసిఆర్ చచ్చుడో" అనే నినాదం తో కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణ సాదించాడు అని అన్నారు.అటువంటి పోరాట ఘట్టం గుర్తు చేసుకోవటం తెలంగాణ ప్రజల కనీస భాద్యత అని అన్నారు. దేశమే ఆశ్చర్యపోయే విధంగా జరిగిన ఆనాటి గుర్తు చేసుకోవడానికి దీక్ష దివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక హామీ కూడా పూర్తిగా అమలు చేయలేదని...! కాంగ్రెస్ చేస్తున్న మోసాల పై గ్రామాలలో చర్చ పెట్టాలన్నారు. మళ్లీ బిఆర్ఎస్ కు పూర్వ వైభవం రావాలంటే గడపగడపకు చర్చ జరగాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు చేబ్రోలు మల్లిఖార్జునరావు,మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బంధం శ్రీనివాసరావు, మాజీ జడ్పిటిసి బానోత్ కొండ, పారా ప్రసాద్,ఇటికాల శ్రీనివాసరావు,వెంగళ కనకయ్య,ఉపేందర్, కంచర్ల బాబు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.





# సమత సైనిక్ దళ్ ఆధ్వర్యంలో ఇరుగు జానేష్ కు ఘన సన్మానం

## -ఈ కార్యక్రమంలో మాగి ముఖేష్,నారపోగు సైదులు

**(నేటి ఫోకస్ న్యూస్) బోనకల్లు మాగి ముఖేష్:**

భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విజయవాడ గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో సమత సైనిక దళ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు సమత సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వరరావు అధ్యక్షతన ఎస్ ఎస్ డి ఉమేష్ సింగ్ జాతీయ ముఖ్య నాయకులు డాక్టర్ ఏ ఆర్ జోషి ఎస్.ఎస్డి జాతీయ అధ్యక్షులు శ్రీ రాజ కుమార్ గౌతమ్ ఎస్.ఎస్డి ఇండియా నేషనల్ సెక్రటరీ శ్రీ కె రామకృష్ణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి శ్రీ విజయలక్ష్మి రావడం జరిగింది. మరియు మన ఖమ్మం జిల్లాకు చెందిన వ్యక్తి బోనకల్ మండల వైయస్సార్ తెలంగాణ పార్టీ మండల మాజీ అధ్యక్షులు ఇరుగు జానేష్ కు షీల్డ్ తో పాటు సాలువతో సన్మానించడం విశేషం.



# కేసిఆర్ ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన... కెసిఆర్

**నేటి ఫోకస్ న్యూస్ నవంబర్27 ఉప్పల్ :**

భారత రాష్ట్ర సమితి పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావును, ఉప్పల్ నియోజకవర్గ శాసన సభ్యుడు బండారి లక్ష్మారెడ్డి తన జన్మదిన సందర్భంగా ఎర్రవెల్లిలోని కెసిఆర్ కు చెందిన వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా కలిసి కెసిఆర్ యొక్క ఆశీర్వాదం తీసుకున్నాడు.అనంతరం మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి బహుమతి అందజేసి పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# రెండు ఉద్యోగాలు సాధించిన ఉమామహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని



- సన్మానించిన కళాశాల సిబ్బంది
- అభినందించిన ప్రిన్సిపాల్ పగంగి రవి
- ముందుగా కానిస్టేబుల్ ట్రైనింగ్ పూర్తి తధానంతరం ఎస్జిటి టీచర్

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ నవంబర్ 27**

బాల్మర్ మండలం కొండనాగుల గ్రామంలోని ఉమామహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల బిఏ మూడవ సంవత్సరము చదువుతున్న విద్యార్థిని రేణుక కు రెండో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంతో ముందుగా కానిస్టేబులు ఉద్యోగాన్ని సాధించిన విద్యార్థిని కానిస్టేబుల్ పూర్తి చేసుకున్న సమయంలోనే ఎస్జిటీ టీచర్ గా ఉద్యోగం సాధించడం జరిగినది. ఈ విషయాన్ని గమనించిన కళాశాల యాజమాన్యం విద్యార్థిని పి రేణుకకు కళాశాల ప్రిన్సిపాల్ పరంగి రవి ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపక బృందం ఘనంగా సన్మానించడం జరిగినది. ఒకేసారి రెండు ఉద్యోగాలు సాధించడంతో కళాశాలకు ఎంతో గర్వకారణమని కళాశాల ప్రిన్సిపాల్ అరంగి రవి విద్యార్థిని కొనియాడాడు. కళాశాల అధ్యాపకులు వెంకటయ్య అశోక్ కుమార్ లక్ష్మణ్ గౌడ్, మల్లయ్య గాయత్రి అధ్యాపకేతర బృందం నరసింహారావు బి నరసింహులు శివమ్మ పర్వీన బేగం చాంద్ బి రేణుక ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి వైభవంగా లక్ష చామంతి పుష్పయాగం

**(నేటి ఫోకస్ న్యూస్) జగ్గయ్యపేట తిరుమలగిరి మాగి ముఖేష్:**





ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం తిరుమలగిరి గ్రామంలో తిరునగరి కొండపై వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి స్వయంభూవు వాల్మీకోద్భవం వారి దేవస్థానం నందు బుధవారం లక్ష చామంతి పుష్పయాగమును ఎంతో వైభవోపేతముగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయం మొత్తం పుష్పాలంకరణ చేసి మంగొల్లు వారిచే ఏకాహం కార్యక్రమం,ఉదయం అభిషేకములు, మొదలు సాయంత్రం పూర్ణాహుతి వరకు స్వామివారికి లక్ష చామంతి వైభవంగా నిర్వహించడం జరిగిందని, ఈ లక్ష చామంతి పుష్ప యాగము ఆలయ ప్రధాన అర్చకులు తిరునగరి రామకృష్ణ మాచార్యులు వారిచే నిర్వహించబడిందని ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ కె.రవీంద్ర భరద్వాజ దంపతులు ధర్మకర్తలు పాల్గొన్నారని ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి ఎం.కె.టి.ఎన్ వరప్రసాద్ తెలియజేసారు.

# భారతీయ జనతా పార్టీ నియోజక వర్గ సంస్థ గత సమీక్ష సమావేశం

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ నవంబర్ 27**



అచ్చంపేట పట్టణంలోని మాజీ మంత్రివర్యులు పోతూ గంటి రాములు నివాసంలో అచ్చంపేట నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ సంస్థగత సమీక్ష సమావేశం నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా బిజెపి ఎన్నికల రిటర్నింగ్ అధికారి బాదమో ని శ్రీనివాస్ గౌడ్ పాల్గొనడం జరిగిందీ. సమావేశం ను ఉద్దేశించి ప్రసంగించిన శ్రీనివాస్ గౌడ్ రాష్ట్రంలో బిజెపి సభ్యత నమోదును 100 శాతం అచ్చంపేట నియోజకవర్గం విజయవంతంగా పూర్తి చేయడం లో నాయకులు కార్యకర్తల కృషిని అభినందించారు. ప్రతి పోలింగ్ బుత్ కు ఒకరు క్రియాశీల సభ్యత్వం పొందాలని గ్రామాలలో బూతు కమిటీలను నూతనంగా ఏర్పాటు చేసి పటిష్ట పరచాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపుకు నాయకులు కార్యకర్తలు సిద్ధం కావాలని కోరారు.మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల మోసాన్ని ప్రజలను కులాలుగా విభజించు బిపాలించు నీచ రాజకీయాన్ని గుర్తించి చిత్తుగా ఓడించారని తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీకి మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు పునరావృతం అవుతాయని ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న హామీలను అమలు చేయని కాంగ్రెస్ పార్టీ నీ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వేముల నరేందర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ్య నాయక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మండి కారి బాలాజి , దుర్గ ప్రసాద్, ఎస్టి మోర్చా రాష్ట్ర నాయకులు రైల్వే బోర్డు మెంబర్ ధర్మా నాయక్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు, జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు బల్మూరి జానకి, జిల్లా కార్యదర్శి సెంట్రల్ ఫిల్మ్ బోర్డు సభ్యులు శ్రీను నాయక్,అసెంబ్లీ కన్వీనర్ మోక్తాల రేణయ్యా , యువ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్ లాల్ చౌహాన్,మండల ఆధ్యక్షులు,పాల్గొన్నారు.

# రైతు సభ రైతు పండుగను విజయవంతం చేయండి



## అని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ నవంబర్ 27**

నవంబర్ 30న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించే రైతు పండుగ, రైతు భారీ బహిరంగ సభను నాగర్ కర్నూల్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మీడియాకు ఒక వీడియోను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గడిచిన ఏడాది పాలనలో రాష్ట్ర ప్రభుత్వం మరే రంగానికి లేని విధంగా వ్యవసాయ రంగానికి అధిక మొత్తం నిధులు కేటాయించిందన్నారు.ముఖ్యంగా రైతు రుణ మాఫీతో రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో కనీసం 20 వేల మంది నుంచి 30 వేల మంది రైతులకు లబ్ది పొందారన్నారు.గతంలో దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతుల పక్షపాతిగా ఎలా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాడో అంతకంటే రెట్టింపుగా సీఎం రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమ కోసం కృషి చేస్తున్నాడని పేర్కొన్నారు.కావున ఈ ప్రభుత్వం ద్వారా రైతులకు పెద్ద ఎత్తున చేకూరిన ప్రయోజనాలకు సంబంధించిన అంశాలు, వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులు, ఆదర్శ రైతుల ప్రసంగాలు, ఈ రైతు సదస్సులో ప్రధాన అంశాలుగా ఉంటాయన్నారు.ఈనెల 28 న ఉదయం 10 గంటలకు ఈ రైతు సదస్సు ప్రారంభమవుతుందని, మొదటి రోజు సదస్సుకు రైతులు హాజరవుతారని, ప్రారంభ సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తాను ప్రారంభిస్తానని, ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు హాజరవుతారు.రెండో రోజైన 29న మహబూబ్ నగర్ జిల్లా యేతర ప్రాంతాల నుండి రైతులు హాజరవుతారని, 30 న రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి కనీసం లక్ష మంది రైతులు ఈ రైతు సదస్సుకు హాజరవుతారని వివరించారు.మొదటి రెండు రోజులు రోజు 5 వేల మంది చొప్పున రైతులు హాజరవుతారని చివరన 30 న తేదీన సదస్సుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు.ఎమ్మెల్యేతో పాటు అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట గోపాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# దివ్యాంగుల సాధికారత అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

## ఈనెల 29 వరకు దివ్యాంగులకు దరఖాస్తులకు చేసుకునేందుకు అవకాశం

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 27:**



దివ్యాంగుల సాధికారత అవార్డు -2024 కోసం అర్హులైన దివ్యాంగుల అభ్యర్థులు ఈ నెల 29లోగా దరఖాస్తు చేసుకోవాలని, దివ్యాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఏటా డిసెంబరు 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా అవార్డులు అందిస్తున్నామన్నారు. అవార్డుల కోసం దరఖాస్తు ఫారాలు www.wdsc.telangana.gov.in వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు పేర్కొన్నారు.

# హాయ్.. నేను రానా దగ్గుబాటిలో సందడి చేసిన శ్రీలీల, జొన్నల గడ్డ



టాలీవుడ్ యాక్టర్ రానా దగ్గుబాటి కాంపౌండ్ నుంచి వస్తోన్న టాక్ షో ది రానా దగ్గుబాటి షో. హాయ్.. నేను రానా దగ్గుబాటి.. అవును ఇది ఒక షో. కానీ మీరంతా ఈ షో దేని గురించి ఆశ్చర్యపోతున్నారు. నాకింకా ఏం తెలియదు.. అంటూ రానా షేర్ చేసిన ఇంట్రో వీడియో ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా సెకండ్ ఎపిసోడ్ ప్రోమోను విడుదల చేశారు మేకర్స్. ఈ ఎపిసోడ్‌లో సిద్దు జొన్నలగడ్డ, శ్రీలీల సందడి చేశారు. డీజే టిల్లు స్టైల్‌లో సిద్ధు, శ్రీలీల మధ్య వచ్చే ప్రోమో ఫన్‌గా సాగుతూ క్యూరియాసిటీ పెంచుతోంది. సరదా చిట్‌చాట్, ఆటపాటలతో ఎపిసోడ్ ఉండబోతున్నట్టు ప్రోమో హింట్ ఇచ్చేస్తుంది. ఈ ప్రోమోపై ఓ లుక్కేయండి మరి. ఫుల్ ఎపిసోడ్ శనివారం అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఫస్ట్ ఎపిసోడ్‌లో నాని, తేజ సజ్జా, ప్రియాంకా అరుళ్ మోహన్ గెస్టులుగా హాజరయ్యారు. టాక్ షో నెక్స్ట్ ఎపిసోడ్స్‌లో నాగ చైతన్య, ఎస్ఎస్ రాజమౌళి, దుల్కర్ సల్మాన్, రాంగోపాల్ వర్మ, మీనాక్షి చౌదరి, రిషబ్ శెట్టి లాంటి స్టార్ సెలబ్రిటీలతో సందడిగా సాగనుంది.



# చిరుత వచ్చిదంటూ ప్రియాంకజైన్ ప్రాంక్

## కేసు నమోదు

బుల్లితెర నటి ప్రియాంక జైన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. 'జానకి కలగనలేదు..', 'మౌన రాగం' వంటి సీరియల్స్‌తో బాగా ఫేమస్ అయ్యింది. తన అందం, అభినయంతో తెలుగింటి బుల్లితెర ఆడియెన్స్ కు బాగా చేరువైంది. ఇదే క్రమంలో బిగ్ బాస్ తెలుగు సీజన్-7 లో అడుగు పెట్టింది. తన ఆట, మాట తీరుతో మెప్పించి ఏకంగా టాప్-5లో నిలిచింది. ప్రియాంక సోషల్ మీడియాలో చాలా యాక్టివ్. తన ప్రియుడు, బుల్లితెర నటుడు శివకుమార్‌తో కలిసి తరచూ ప్రాంక్ వీడియోలు చేస్తూ సందడి చేస్తుంటుంది. ఈ బుల్లితెర నటి తాజాగా ఓ వివాదంలో చిక్కుకుంది. ప్రియాంక జైన్.. తన ప్రియుడు శివకుమార్‌తో కలిసి తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లారు. అయితే, అక్కడ కూడా ఓ ప్రాంక్ వీడియో చేసి నెట్టింట విమర్శలపాలవుతున్నారు ఈ లవ్‌బర్డ్స్. తిరుమల మెట్ల మార్గంలో చిరుత సంచరించే ఏడో మైలు రాయి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వద్ద వీరిద్దరూ కలిసి రీల్స్ చేశారు. చిరుత వచ్చిందంటూ ఫేక్ ఆడియో పెట్టి అక్కడి నుంచి పరుగులు తీశారు. ఈ వీడియోని తిరుమల దారిలో చిరుత ఎటాక్..? అనే క్యాప్షన్‌తో యూట్యూబ్‌లో వీడియో వదిలారు. చివరికి చిరుత లేదు.. అదంతా ప్రాంక్ అని నెటిజన్లను ఫూల్స్‌ని చేసేశారు. ప్రస్తుతం ఈ ప్రాంక్ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. దీనిని చూసిన నెటిజన్లు, శ్రీవారి భక్తులు ప్రియాంక జైన్ జంటపై తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. పవిత్రమైన నడకదారి మార్గంలో అలాంటి వీడియోలు చేయడం ఏంటి..? అంటూ ప్రశ్నిస్తున్నారు. కేవలం వ్యూస్ కోసం, తిరుమల పవిత్రతను దెబ్బ తీస్తారా..? అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన ఈ వీడియో ఆధారంగా..వారిద్దరిపై చర్యలు తీసుకునేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమైంది.

# డాక్యుమెంటరీపై కోర్టును ఆశ్రయించిన ధనుష్

## నయన దంపతులపై దావా



లేడీ సూపర్ స్టార్ నయనతార.. తమిళ స్టార్ ధనుష్ మధ్య వివాదం మరింత ముదురుతోంది. నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతున్న నయన్ డాక్యుమెంటరీ విషయంలో ధనుష్ వెనక్కి తగ్గడం లేదు. ఈ డాక్యుమెంటరీలో తన అనుమతి లేకుండా 'నేనూ రౌడీనే' మూవీ షూటింగ్ క్లిప్పింగ్స్‌ని వాడుకున్నారంటూ రూ.10కోట్ల పరిహారం ఇవ్వాలని ధనుష్ ఇప్పటికే డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ వ్యవహారంపై ధనుష్ కోర్టును ఆశ్రయించారు. అనుమతి లేకుండా నేను రౌడీనే సినిమా విజువల్స్‌ను వాడుకున్నారని ధనుష్ నిర్మాణ సంస్థ వండర్‌బార్ ఫిల్మ్స్ మద్రాస్ హైకోర్టులో దావా వేసింది. నయన్ దంపతులతోపాటు వారికి చెందిన రౌడీ పిక్చర్స్‌పై కూడా దావా వేసింది. ధనుష్ పిటిషన్‌ను పరిశీలించిన ధర్మాసనం.. విచారణకు అంగీకరించింది. కాగా, నయన్.. ధనుష్ మధ్య గతకొంత కాలంగా వార్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. నయనతార పెళ్లితో పాటు ఆమె జర్నీకి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీని రూపొందించింది. ఈ డాక్యుమెంటరీ ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. అయితే, ఈ డాక్యుమెంటరీలో ధనుష్ నిర్మాతగా వ్యవహరించిన 'నేనూ రౌడీనే' మూవీ షూటింగ్ క్లిప్పింగ్స్‌ని వాడుకున్నారు. ఆ క్లిప్పింగ్‌ను డాక్యుమెంటరీలో వాడుకునేందుకు అనుమతి లేకపోవడంతో రూ.10కోట్ల పరిహారం ఇవ్వాలని ధనుష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నయనతారకు లీగల్ నోటీసులు కూడా పంపారు. ఈ క్రమంలోనే ధనుష్‌ని లక్ష్యంగా చేసుకొని నయనతార ఓ బహిరంగ లేఖను విడుదల చేసింది. చట్టపరంగా తేల్చుకుంటానని తేల్చి చెప్పింది. ప్రస్తుతం ఈ వ్యవహారం తమిళ చిత్ర పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలోనే ధనుష్ కోర్టును ఆశ్రయించడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.



# కాబోయే భర్తను పరిచయం చేసిన కీర్తి సురేష్

దక్షిణాది అగ్ర కథానాయికల్లో ఒకరైన కీర్తి సురేశ్ త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కబోతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. తన చిరకాల మిత్రుడు ఆంటోనీ తట్టిల్‌తో ఏడడుగులు వేయబోతున్నారంటూ తమిళ మీడియాతో పాటు ఇటు తెలుగులో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలో కీర్తి తాజాగా కీలక ప్రకటన చేశారు. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను నిజం చేస్తూ.. తన బాయ్‌ఫ్రెండ్‌ను కీర్తి సురేశ్ తాజాగా పరిచయం చేశారు. ఆంటోని తట్టిల్‌తో 15 ఏళ్లుగా ప్రేమలో ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. ఇద్దరూ సూర్యుడివైపు చూస్తున్న ఓ అందమైన ఫొటోను పంచుకున్నారు. ట్వీట్‌కు లవ్ సింబల్‌తో అని క్యాప్షన్ పెట్టారు. ఈ ట్వీట్ చూసిన అభిమానులు, నెటిజన్లు కీర్తికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఆంటోనీ దుబాయ్‌కి చెందిన వ్యాపారవేత్త అని తెలిసింది. వీరిద్దరూ కలిసి ఒకే పాఠశాలలనే చదివినట్లు సదరు కథనాలు పేర్కొంటున్నాయి. ఈ హైస్కూల్ ప్రేమికులు ఇప్పుడు వివాహ బంధంతో ఒక్కటి కాబోతున్నారు. కాగా, డిసెంబర్ రెండో వారంలో డెస్టినేషన్ వెడ్డింగ్ జరగనుందని సమాచారం. డిసెంబర్ 11, 12 తేదీల్లో గోవాలో గ్రాండ్ వెడ్డింగ్ జరగబోతోందంట. ఈ వివాహ వేడుకకు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరుకానున్నట్లు తెలిసింది. అయితే, తమ మధ్య ఉన్న రిలేషన్ షిప్ గురించి ఓపెన్ అయిన కీర్తి సురేశ్.. పెళ్లి గురించి మాత్రం ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు.

# ముగిసిన ఐపీఎల్ మెగా వేలం

## రూ.639.15 కోట్లు ఖర్చుచేసిన ఫ్రాంచైజీలు
## మార్చి 14 నుంచి ప్రారంభం ఐపీఎల్ 2025 సీజన్




సౌదీ అరేబియాలోని జెద్దా నగరంలో ఐపీఎల్ 2025 మెగా వేలం రెండు రోజుల పాటు విజయవంతంగా జరిగింది. ఈ భారీ ఈవెంట్‌లో మొత్తం 577 మంది ఆటగాళ్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోగా, 182 మంది ఆటగాళ్లు వేలంలో అమ్ముడయ్యారు. మరో 395 మంది ఆటగాళ్లను ఫ్రాంచైజీలు ఎంచుకోలేదు. 8 మంది ఆటగాళ్లను ఫ్రాంచైజీలు రైట్ టు మ్యాచ్ కార్డుతో తనవారిని ఎంచుకున్నాయి. ఈ వేలంలో ఫ్రాంచైజీలు మొత్తం రూ.639.15 కోట్లు ఖర్చు చేశాయి. లక్నో సూపర్ జెయింట్స్ జట్టు రిషబ్ పంత్‌ను అత్యధికంగా రూ.27 కోట్లకు కొనుగోలు చేశారు. ఐపీఎల్ 2025 సీజన్ మార్చి 14 నుంచి ప్రారంభమవనుంది. ఈ సీజన్‌లో ఫ్రాంచైజీలు తీసుకున్న కొత్త ఆటగాళ్లతో జట్లు మరింత బలంగా కనిపిస్తున్నాయి.

చెన్నై సూపర్ కింగ్స్ జట్టు

నూర్ అహ్మద్ (10 కోట్లు), రవిచంద్రన్ అశ్విన్ (9.75కోట్లు), డెవాన్ కాన్వే (6.25 కోట్లు)
ఖలీల్ అహ్మద్ (4.8 కోట్లు) రచిన్ రవీంద్ర (4 కోట్లు, %=ువీ%) అన్షుల్ కంబోజ్ (3.4 కోట్లు) రాహుల్ త్రిపాఠి (3.4 కోట్లు)
సామ్ కర్రన్ (2.4 కోట్లు) గుర్జప్నీత్ సింగ్ (2.2 కోట్లు) నాథన్ ఇల్లిస్ (2 కోట్లు)
దీపక్ హుడా (1.7 కోట్లు) జేమీ ఓవర్టన్ (1.5 కోట్లు) విజయ్ శంకర్ (1.2 కోట్లు) వన్ష్ బేడీ (55 లక్షలు) ఆండ్రే సిద్దార్థ్ (30 లక్షలు) శ్రేయస్ గోపాల్ (30 లక్షలు)
రామకృష్ణ ఘోష్ (30 లక్షలు) కమలేశ్ నాగర్‌కోటి (30 లక్షలు) ముకేశ్ చౌదరీ (30 లక్షలు) షేక్ రషీద్ (30 లక్షలు)

ఢిల్లీ క్యాపిటల్స్

కేఎల్ రాహుల్ (14 కోట్లు) మిచెల్ స్టార్క్ (11.75 కోట్లు) టి నటరాజన్ (10.75 కోట్లు) జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్ (9 కోట్లు, %=ువీ%) ముకేశ్ కుమార్ (8 కోట్లు, %=ువీ%) హ్యారీ బ్రూక్(6.25 కోట్లు)
అషుతోశ్ శర్మ (3.8 కోట్లు) మోహిత్ శర్మ (2.2 కోట్లు) ఫాఫ్ డుప్లెసిస్ (2 కోట్లు) సమీర్ రిజ్వి (95 లక్షలు) డొనొవన్ ఫెరియెరా (75 లక్షలు) దుష్మంత చమీరా (75 లక్షలు)
విప్రాజ్ నిగమ్ (50 లక్షలు) కరుణ్ నాయర్ (50 లక్షలు) మాధవ్ తివారి (50 లక్షలు) త్రిపురణ విజయ్ (30 లక్షలు) మాన్వంత్ కుమార్ (30 లక్షలు) అజయ్ మండల్ (30 లక్షలు) దర్శన్ నల్కండే (30 లక్షలు)

గుజరాత్ టైటాన్స్

జోస్ బట్లర్ (15.75 కోట్లు) సిరాజ్ (12.25 కోట్లు) రబాడ (10.75 కోట్లు) ప్రసిద్ధ్ కృష్ణ (9.5 కోట్లు) వాషింగ్టన్ సుందర్ (3.2 కోట్లు) షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్ (2.6 కోట్లు) గెరాల్డ్ కొయెట్జీ (2.4 కోట్లు)
గ్లెన్ ఫిలిప్స్ (2 కోట్లు) సాయి కిషోర్ (2 కోట్లు, %=ువీ%) మహిపాల్ లోమ్రార్ (1.7 కోట్లు) గుర్నూర్ సింగ్ బ్రార్ (1.3 కోట్లు) అర్షద్ ఖాన్ (1.3 కోట్లు) కరీమ్ జనత్ (75 లక్షలు)
జయంత్ యాదవ్ (75 లక్షలు) ఇషాంత్ శర్మ (75 లక్షలు) కుమార్ కుషాగ్రా (65 లక్షలు) మానవ్ సుతార్ (30 లక్షలు) కుల్వంత్ కేజ్రోలియా (30 లక్షలు) అనూజ్ రావత్ (30 లక్షలు) నిషాంత్ సింధు (30 లక్షలు)

కోల్‌కతా నైట్ రైడర్స్

వెంకటేశ్ అయ్యర్ (23.75 కోట్లు) అన్రిచ్ నోర్జే (6.50 కోట్లు) క్వింటన్ డికాక్ (3.60 కోట్లు) అంగ్‌క్రిష్ రఘువంశీ (3 కోట్లు) స్పెన్సర్ జాన్సన్ (2.8 కోట్లు) మొయిన్ అలీ (2 కోట్లు)
రహ్మానుల్లా గుర్బాజ్ (2 కోట్లు) వైభవ్ అరోరా (1.80 కోట్లు) అజింక్య రహానే (1.5 కోట్లు) రోవ్‌మన్ పావెల్ (1.5 కోట్లు) ఉమ్రాన్ మాలిక్(75 లక్షలు) మనీశ్ పాండే (75 లక్షలు)
అనుకూల్ రాయ్ (40 లక్షలు) లవ్నిత్ సిసోడియా (30 లక్షలు) మయాంక్ మార్కండే (30 లక్షలు)

లక్నో సూపర్ జెయింట్స్

రిషబ్ పంత్ (27 కోట్లు) ఆవేశ్ ఖాన్ (9.75 కోట్లు) ఆకాశ్‌దీప్ (8 కోట్లు) డేవిడ్ మిల్లర్ (7.5 కోట్లు) అబ్దుల్ సమద్ (4.2 కోట్లు) మిచెల్ మార్ష్ (3.4 కోట్లు) షాబాజ్ అహ్మద్ (2.4 కోట్లు) ఎయిడెన్ మార్క్రమ్ (2 కోట్లు)
మాథ్యూ బ్రీట్జ్కీ (75 లక్షలు) షమార్ జోసఫ్ (75 లక్షలు, %=ువీ%) ఎం సిద్దార్థ్ (75 లక్షలు) అర్శిన్ కులకర్ణి (30 లక్షలు) రాజవర్ధన్ హంగార్గేకర్ (30 లక్షలు) యువరాజ్ చౌదరీ (30 లక్షలు)
ప్రిన్స్ యాదవ్ (30 లక్షలు) ఆకాశ్ సింగ్ (30 లక్షలు) దిగ్వేశ్ సింగ్ (30 లక్షలు) హిమ్మత్ సింగ్ (30 లక్షలు) ఆర్యన్ జుయల్ (30 లక్షలు)

ముంబై ఇండియన్స్

ట్రెంట్ బౌల్ట్ (12.50 కోట్లు) దీపక్ చాహర్ (9.25 కోట్లు) విల్ జాక్స్ (5.25 కోట్లు) నమన్ ధిర్ (5.25 కోట్లు, %=ువీ%) అల్లా ఘజన్‌ఫర్ (4.8 కోట్లు) మిచెల్ సాంట్నర్ (2 కోట్లు)
ర్యాన్ రికెల్టన్ (1 కోటీ) లిజాడ్ విలియమ్స్ (75 లక్షలు) రీస్ టాప్లే (75 లక్షలు) రాబిన్ మింజ్ (65 లక్షలు) కర్ణ్ శర్మ (50 లక్షలు) విఘ్నేశ్ పుథుర్ (30 లక్షలు) అర్జున్ టెండూల్కర్ (30 లక్షలు)
బెవాన్ జాన్ జాకబ్స్ (30 లక్షలు) వెంకట సత్యనారాయణ పెన్మత్స (30 లక్షలు) రాజ్ అంగద్ బవా (30 లక్షలు) శ్రీజిత్ కృష్ణణ్ (30 లక్షలు) అశ్వనీ కుమార్ (30 లక్షలు)

పంజాబ్ కింగ్స్

అయ్యర్(26.75 కోట్లు) చహల్(18 కోట్లు) అర్షదీప్ సింగ్ (18 కోట్లు, %=ువీ%) స్టోయినిస్ (11 కోట్లు) మార్కో జన్సెన్ (7 కోట్లు) వధేరా (4.2 కోట్లు) మ్యాక్స్‌వెల్ (4.2 కోట్లు) ప్రియాన్ష్ ఆర్య (3.8 కోట్లు) ఇంగ్లిస్ (2.6 కోట్లు) ఒమర్‌జాయ్ (2.4 కోట్లు) ఫెర్గూసన్ (2 కోట్లు) విజయ్‌కుమార్ వైశాఖ్ (1.8 కోట్లు) యశ్ ఠాకర్ (1.60కోట్లు) హర్ప్రీత్ బ్రార్ (1.5కోట్లు) ఆరోన్ హార్డీ (1.25 కోట్లు) విష్ణు వినోద్ (95 లక్షలు) జేవియర్ బార్ట్‌లెట్ (80 లక్షలు)
కుల్దీప్ సేన్ (80 లక్షలు) ప్రవిణ్ దూబే (30 లక్షలు) పైలా అవినాశ్ (30లక్షలు) సూర్యాంశ్ షెడ్గే (30 లక్షలు) ముషీర్ ఖాన్ (30 లక్షలు) హర్నూర్ పన్నూ (30 లక్షలు)

రాజస్థాన్ రాయల్స్

జోఫ్రా ఆర్చర్ (12.50 కోట్లు) తుషార్ దేశ్‌పాండే (6.5 కోట్లు) వనిందు హసరంగ (5.25 ?కోట్లు) మహీశ్ తీక్షణ (4.40 కోట్లు) నితీశ్ రాణా (4.2 కోట్లు) ఫజల్ హక్ ఫారూకీ (2 కోట్లు)
క్వేనా మపాకా (1.5 కోట్లు) ఆకాశ్ మధ్వాల్ (1.20 కోట్లు) వైభవ్ సూర్యవంశీ (1.1 కోట్లు) శుభమ్ దూబే (80 లక్షలు) యుద్ధ్‌వీర్ చరక్ (35 లక్షలు) ఆశోక్ శర్మ (30 లక్షలు)
కునాల్ రాథోడ్ (30 లక్షలు) కుమార్ కార్తికేయ (30 లక్షలు)

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు

జోష్ హాజిల్‌వుడ్ (12.50 కోట్లు) ఫిల్ సాల్ట్ (11.50 కోట్లు) జితేశ్ శర్మ (11 కోట్లు) భువనేశ్వర్ కుమార్ (10.75 కోట్లు) లియామ్ లివింగ్‌స్టోన్ (8.75 కోట్లు) రసిఖ్ దార్ (6 కోట్లు)
కృనాల్ పాండ్యా (5.75 కోట్లు) టిమ్ డేవిడ్ (3 కోట్లు) జేకబ్ బేతెల్ (2.6 కోట్లు) సుయాశ్ శర్మ (2.6 కోట్లు) దేవ్‌దత్ పడిక్కల్ (2 కోట్లు) నువాన్ తుషార (1.6 కోట్లు)
రొమారియో షెపర్డ్ (1.5 కోట్లు) లుంగి ఎంగిడి (1 కోటీ) స్వప్నిల్ సింగ్ (50 లక్షలు, %=ువీ%) మోహిత్ రతీ (30 లక్షలు) అభినందన్ సింగ్ (30 లక్షలు) స్వస్తిక్ చికార (30 లక్షలు) మనోజ్ భాంగడే (30 లక్షలు)

సన్‌రైజర్స్ హైదరాబాద్

ఇషాన్ కిషన్ (11.25 కోట్లు) మొహమ్మద్ షమీ (10 కోట్లు) హర్షల్ పటేల్ (8 కోట్లు) అభినవ్ మనోహర్ (3.20కోట్లు) రాహుల్ చాహల్ (3.20 కోట్లు) ఆడమ్ జంపా (2.40 కోట్లు) సిమ్రన్‌జీత్ సింగ్ (1.50 కోట్లు) ఎస్‌హాన్ మలింగ (1.2 కోట్లు) బ్రైడన్ కార్స్ (1 కోటీ) జయదేవ్ ఉనద్కత్ (1 కోటీ) కమిందు మెండిస్ (75 లక్షలు) జీషన్ అన్సారీ (40 లక్షలు)సచిన్ బేబి (30 లక్షలు) అనికేత్ వర్మ (30 లక్షలు) అథర్వ తైడే (30 లక్షలు)